## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

4




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 05 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




## మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

- లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు
- వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం
- సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు
- దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్

2



## ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాని కి 3500 ఇందిరమ్మ ఇండ్లు

4

- మంత్రి వర్యులు పొంగులేటి



## కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి: నున్నా నాగేశ్వరరావు

5



## 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- డిప్యూటీ డైరెక్టర్ మణమ్మ



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

ఈవిద్యా సంవత్సరం మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని భద్రాచలం ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ మణమ్మ కోరారు. శనివారం దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో గల రేగుబల్లి 1 ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన ఆమె విద్యార్థినిల నుండి విషయాలు అడిగి తెలుసుకున్నారు పలువురు విద్యార్థినిలను పదవ తరగతి సబ్జెక్టుకు సంబంధించిన విషయాలను ప్రశ్న రూపంలో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నోటు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినిల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. పాఠ్యాంశాల్లో ఏదైనా అనుమానాలు ఉంటే సంబంధిత సబ్జెక్టు టీచర్లను సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థులు వందకి 100% ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా ఆమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## భోపాల్లో జాతీయస్థాయి సైన్స్ కాంగ్రెస్ సదస్సు..




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

31వ సైన్స్ కాంగ్రెస్ జాతీయ స్థాయి సదస్సు మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి జాతీయ స్థాయికి ఎంపికైన బాల శాస్త్రవేత్త లు వారి ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి 12మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థి డార్విన్ బాలాజీ తను చేసిన సొల్యూషన్స్ టు ద కన్వర్జేషన్ ఆఫ్ బయో డైవర్సిటీ ఫ్రమ్ ద గ్రానైట్ ఎగ్జాస్టర్స్ ప్రాజెక్టు ను ప్రదర్శిస్తున్నాడు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహనియాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థి దశ నుంచే ఈ విధంగా పరిశోధనలు చేసి ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. రాబోవు కాలంలో దేశ ప్రజల అవసరాలు, అభివృద్ధి, ప్రాధాన్యంగా శాస్ర సాంకేతిక రంగాల్లో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం కో ఆర్డినేటర్ సాంబశివ రెడ్డి, అకడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, నితీష్, శాంతి, రాంగోపాల్రెడ్డి, శ్రీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

- లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి
- ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు
- వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం
- సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు
- దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకుపోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు. ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సర్పంచ్ లు, ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాల ను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని, నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని, రైతాంగ సమస్యలు పరిష్కరించలేక , అంబానీ, ఆదాని, బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోవటం మానేశారని దుయ్యబట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని, యాడాదికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని, ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు. తమ్ముడు రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని, నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు లేవని, అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని, రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని, బాధ్యతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే ఆయన సవాల్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవటం దాచుకోవడానికే పరిమితమైందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధంగా ఉందని, అటువంటి వారికి భవిష్యత్తు ఉండదని అన్నారు. తులం బంగారం, లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.

**100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా:-** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని, యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా , వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తాగునీరు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాక జాతాలకు ఖమ్మంలో ఘన స్వాగతం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. యుటియఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు ఈనెల 5 నుండి 8 వరకు కాకినాడలో జరుగుతున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో రెండవ మహాసభ ఖమ్మంలో, తొమ్మిదవ మహాసభ హైదరాబాద్ లో, పదకొండవ మహాసభ నల్గొండ నందు జరిగాయని ఈ మూడు మహాసభల పతాకాలను జాతాలో కాకినాడ తీసుకెళ్తున్నామని టియస్ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ.రవి, ఎ.వెంకట్ తెలియజేశారు. శనివారం స్థానిక మంచి కంటి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రెస్ మీట్ ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అధ్యయనం ,అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా యుటిఎఫ్ పయనిస్తున్నదని, ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని, అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని, విద్యా కమిషన్ ద్వారా విద్యా రంగంలో అవసరమైన మార్పులు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని వారు కోరారు. పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నిటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి.నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరొకసారి గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

**జాతాకు ఘన స్వాగతం పలికిన యుటియఫ్ శ్రేణులు**

హైదరాబాద్, నల్గొండ జాతాలకు వరంగల్ క్రాస్ రోడ్ దగ్గర జిల్లా యుటియఫ్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ర్యాలీగా ఖమ్మం నగరంలోనికి జాతా ప్రవేశించనైనది. అనంతరం ఖమ్మం జిల్లా జాతాను కలుపుకొని వైరా, తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి మీదుగా పతాక జాతా వెళ్ళింది. ఆయా సెంటర్ల వద్ద ఉపాధ్యాయులు ఘనమైన స్వాగతం పలికారు. సీనియర్ నాయకులు జియావుద్దీన్ జెండా ఊపి జిల్లా జాతాను ప్రారంభించారు. ఈ జాతాలో టియస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్.రంజా న్, పారుపల్లి. నాగేశ్వరరావు,జి.వి. నాగమల్లేశ్వర రావు, బి.వెంకన్న , షమి, రాంబాబు, రాందాస్, ఉద్దండ్, సురేష్, నాగేశ్వరరావు, సుధాకర్, నవీన్ కుమార్, అరవింద్, శ్రీనివాసరావు, గురవయ్య, శచేంద్రబాబు సీనియర్ నాయకులు బి నరసింహారావు, రాజశేఖర్, వీరబాబు, కల్యాణం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ప్రముఖుల శుభాకాంక్షలు









**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఖమ్మం జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర ప్రముఖులు నూతన సంవత్సరం సందర్భంగా



శనివారం ఉదయం కలిసి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. కమల్ రాజ్ పుష్పగుచ్ఛమిచ్చి,ప్రముఖ వ్యాపారవేత్త బొల్లం లక్ష్మణ్ తన కుమారుడు రిషి తేజతో పాటు ఎంపీ రవిచంద్రను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు. సీనియర్ జర్నలిస్టు రాజేష్, వరంగల్ లేబర్ కాలనీ గాంధీ నగర్ చర్చి నిర్వాహకులు రెవరెండ్ అరుణ్ జేమ్స్ తదితర ప్రముఖులు ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛాలిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వరంగల్ జిల్లా మున్సిఫ్ టీవీ ఛానల్ కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ రజాక్ (అక్రమ్) శనివారం ఉదయం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఈనెల 8వతేదీన హైదరాబాద్ షాహీన్ నగర్ ఖాన్ కన్వెన్షన్ హాలులో జరిగే తన బామ్మర్ది ఖాజా మీర్ నుస్రత్ అలీఖాన్ పెళ్లికి హాజరు కావలసిందిగా కోరుతూ అక్రమ్ ఎంపీ




రవిచంద్రకు శుభలేఖను అందజేశారు.

**ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను చౌటుప్పల్ మండలం దేవలమ్మనాగవరంలోని శ్రీఆదిమహావిష్ణు ఆలయ కమిటీ ప్రముఖులు వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్ గౌడ్,పన్నాల రాజిరెడ్డి,కెశెట్టి మహేష్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అలాగే, ఈనెల 7వతేదీ నుంచి 11వరకు జరిగే ఆలయ 9వ వార్షిక

బ్రహ్మోత్సవాలు,రాజగోపుర శిఖర ప్రతిష్ఠాపనకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ వారు ఎంపీ రవిచంద్రకు ఆహ్వాన పత్రికను అందజేశారు. వారి ఆహ్వానం పట్ల ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు.

**ఎంపీ వద్దిరాజును సత్కరించిన టీ హోమ్స్ సీఏండీ**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నూతన సంవత్సరం సందర్భంగా టీ హోమ్స్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సీఏండీ నెయిగాపుల వైకుంఠరావు కలిసి శాలువాతో సత్కరించి



హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు వద్ద తమ వెంచర్ ప్రాంగణంలో ఈనెల 4,5వతేదీల్లో జరిపే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్రను కోరుతూ వైకుంఠరావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆయన ఆహ్వానం పట్ల ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించారు.

**ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నూతన సంవత్సరం సందర్భంగా తమిళనాడుకు చెందిన మాజీ ఎమ్మెల్యే సీ.శేఖర్ తన సతీమణి మయూరితో పాటు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**ఎంపీ వద్దిరాజుకు నూతన సంవత్సర శు భాకాంక్షలు**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను నూతన సంవత్సరం సందర్భంగా శనివారం వరంగల్ నగరానికి చెందిన కస్తూరి సతీష్,చెన్న సదానందం,వెలకంటి కన్నయ్య,ఎరుగొండ వినయ్, మహ్మద్ అబ్దుల్ రజాక్(అక్రమ్), శ్రీనివాస్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. అలాగే,కస్తూరి సతీష్ గ్రేటర్ వరంగల్ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ

రవిచంద్ర ఆయన్ను శాలువాతో సత్కరించి అభినందించారు.

**ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బమ్మెర రాంమూర్తి,గుండ్లపల్లి శేషగిరిరావు,నాయినేని రాజేష్ తదితరులు శనివారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**మున్నూరు కాపు సంఘం కేలండర్ ఆవిష్కరణ**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు సంఘానికి చెందిన యువత, మహిళా,సోషల్ మీడియా విభాగాలు ప్రచురించిన 2025 సంవత్సర కేలండర్ ను ఆవిష్కరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర కేలండర్ ను ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజును సంఘం అధ్యక్షుడు వనమాల ప్రవీణ్, మున్నూరు కాపు యువత అధ్యక్షుడు బండి సంజీవ్ కన్వీనర్ చింతపండు మహేందర్,, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదా క్రాంతి, ఉపాధ్యక్షుడు భండారి అనిల్ పటేల్ తదితరులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు చెప్పారు. అలాగే, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ యువత ప్రధాన కార్యదర్శి లవకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మామిడి బాలకృష్ణ, ప్రముఖులు శ్రీరామ్,గురు శ్రీనివాస్,కొండపల్లి రజితా పటేల్,సూరం సంధ్యా రాణి తదితరులు ఎంపీ



వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

**ఎంపీ వద్దిరాజును సత్కరించిన పిడిశెట్టి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బాబా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేతలు పిడిశెట్టి ప్రభాకర్ తన కుమారుడు ప్రవీణ్ తదితరులతో కలిసి శాలువాతో సత్కరించారు. ప్రభాకర్ ఆహ్వానం మేరకు ఎంపీ రవిచంద్ర శనివారం సాయంత్రం హైదరాబాద్ శివరాంపల్లిలోని బాబా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు జీవనశైలి

## ఇతర దేశాలకు విస్తరించేలా రివర్ ఫెస్టివల్

- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
- **భద్రాచలం ఎమ్మెల్యేతో కలిసి పర్యాటక ప్రాంతం బొజ్జిగుప్ప సందర్శన**



**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

ముక్కోటి ఏకాదశి దగ్గర పడుతున్నందున గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను వారి జీవన శైలిని ఇతర దేశాలకు విస్తరించేలా ప్రత్యేకంగా రివర్ ఫెస్టివల్ను నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం రాత్రి దుమ్ముగూడెం మండలంలోని ప్రత్యేకంగా పర్యాటక ప్రాంతంగా తయారు చేస్తున్న బొజ్జిగుప్ప గ్రామాన్ని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తో కలిసి ఆయన సందర్శించారు. పర్యాటకానికి ముస్తాబు చేస్తున్న పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9 10 తేదీలలో జరిగే తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనంనకు భద్రాచలం వచ్చే భక్తులకు ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు గిరిజనుల పాతకాలపు కట్టడాలు వారి జీవనశైలిని బాహ్య ప్రపంచానికి తెలియజేయడానికి ప్రత్యేకంగా రివర్ ఫెస్టివల్ను ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఇది ఆరంభం మాత్రమే అని భవిష్యత్తులో ఈ జిల్లాలోని ఆదివాసి గిరిజనుల సంస్కృతిని ఇతర దేశాలలో ప్రాచుర్యం చెందేలా ప్రయత్నిస్తామని అన్నారు. ఈనెల తొమ్మిదో తారీఖు న ప్రత్యేకించి హైదరాబాదు నుంచి ఒక బృందాన్ని రప్పిస్తున్నామని వారు భద్రాచలంలో ఏర్పాటు చేసే విడిది కేంద్రంలో బసజేసి అక్కడ జరిగే గిరిజన సంస్కృతి కార్యక్రమాలు తిలకించి తర్వాతి రోజు ఉదయం బోజ్జుగుప్ప గ్రామాన్ని సందర్శించి అనంతరం కిన్నెరసాని బెండలపాడు సందర్శించి అక్కడ కళాకృతులు జీవనశైలి పరిశీలించిన తర్వాత వారి స్వస్థలాలకు అవుతారని వారి ద్వారా ఈ పర్యాటక కేంద్రాల ప్రత్యేకతను వీడియో షూట్ చేసి అందరికీ తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ రెవెన్యూ సిబ్బంది, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

విద్యారంగానికి, ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతుల కల్పనకు చేయూతనిస్తున్న పరిశసీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య అందిస్తున్న సేవలు అభినందనీయ మని ఖమ్మం సిడిపిఒ బుర్రావీరభద్రమ్మ అన్నారు. ఖమ్మం నగర ంలోని కొత్తూరు -2 అంగన్వాడీ కేంద్రంలో పరిశ సీతారత్నం ఛారిటబుల్ ఆధ్వర్యంలో ముగ్గురు గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమం లో పాల్గొన్న తల్లుల నుద్దేశించి వీరభద్రమ్మ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అంగన్వాడీ కేంద్రంలో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి వివరించి, అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రానికి శాశ్వత భవనం నిర్మాణం చేయాలని ట్రస్ట్ ఛైర్మన్ పరిశపుల్లయ్య కోరారు. కార్యక్రమంలో గోపాలపురం సెక్టారు పర్యవేక్షకులు మోతుకూరి కోటేశ్వరమ్మ, అంగన్వాడీ ఉపాధ్యాయిని వి శ్రీ వెంకటనాగమణి, ఆయా సత్తెనపల్లి సీతమ్మ తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లులు అంగన్వాడీ ఉపాధ్యాయిని వెంకటనాగమణి, ఆయా సీతమ్మను సత్కరించారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు మద్దతు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కొత్త కలెక్టరేట్ ధర్నా చౌక్ నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని గత కొన్ని రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు మద్దతు తెలుపుతూ మాట్లాడారు . వారి న్యాయబద్ధమైన కోరికలు సమాన పనికి సమాన వేతనం ,లేదా పే స్కేల్ అయినా చేయాలి లేదా క్రమబద్ధీకరణ చేయడం , ఆరోగ్య బీమా , ఉద్యోగ భద్రత వంటివి కల్పించమంటున్నారు గానీ ,గొంతెమ్మ కోరికలు ఏమి కోరట్లేదని అన్నారు . 2023లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పిసీసీ ప్రెసిడెంట్ గా ఉండి మా గవర్నమెంట్ అధికారంలోకి వస్తే టీ తాగే లోపల సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నది మీరే కదా, మీరు ఇచ్చిన హామీలను మీరే నెరవేర్చకపోతే ఎలా ,వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ట్రైబల్ వెల్ఫేర్ వారు 20 రోజులు సమ్మె చేస్తే సీతక్క వాళ్లకి క్రమబద్ధీకరణ చేపించారు. . ఆశా వర్కర్లు సమ్మె చేస్తే వారి జీతాలు పెంచారు . సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చమని అంటుంటే, ఎందుకు నెరవేర్చట్లేదు, వీళ్లేం పాపం చేశారు అని ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో పెళ్ళూరి విజయకుమార్ , బాసాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ. సంపత్ కుమార్, సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు

- **మంత్రి వర్యులు పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కూసుమంచి, నేలకొండపల్లి



మండల లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 15 లక్షలతో కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామంలో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, కోక్యతండా గ్రామంలో 20 లక్షలతో, లింగారం తండాలో 19 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంలో 15 ఏండ్ల ప్రస్థానం

- **వైరా స్టడీ సర్కిల్ అరుదైన కృషి**
- **స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత మాజీ ఎంపిపి వైరా**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

కొన్ని విషయాలు నమ్మశక్యంగా ఉండవు. నిజమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రత్యక్ష భాగస్వామ్యం ఉంటే లేదా నిరంతరం గమనించేవారికే జరిగే కృషి, ఫలితం అర్థమవుతుంది.అలాంటి ఓ అద్భుత కృషి వైరా కేంద్రం లో బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో ప్రతి ఆదివారం ఉదయం 6:30 నుంచి 9గంటల వరకు జరిగే అధ్యయన కేంద్రం విషయం లో ఇది చదివేటప్పుడు మీకు అనిపించవచ్చు. 2010 జనవరి మొదటి వారం మూడోవ తేదీ ప్రారంభం అయి ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా (ఇప్పటి వరకు ఒకవారం కూడా మిస్ కాకుండా)వైరా స్టడీ సర్కిల్ 15 సంవత్సరాల పూర్తి చేసుకుంది.గత 15 సంవత్సరాల కాలంలో మూడు పార్లమెంటు , అసెంబ్లీ ఎన్నికల ఒకసారి కలిసి రెండు సార్లు విడివిడిగా, నాలుగు సార్లు స్థానిక ఎన్నికలు, మహాసభలు, ప్రత్యేక క్యాంపెయిన్స్ సమయం లో కూడా , ముఖ్యమైన బాధ్యులు ఒకరిద్దరు హాజరు కాలేకపోయాన ప్రతి వారం విధిగా స్టడీ సర్కిల్ జరిగింది.కరోనా సమయం లో ఇంటికి పరిమితం అయిన సమయం లో కూడా మాస్క్ ధరించి,భౌతిక దూరం పాటిస్తూ స్టడీ సర్కిల్ లో 60,70 సంవత్సరాల వయస్సు ఉన్న పెద్దలు సైతం రెగ్యులర్గా పొల్గొన్నారు. ఆటంకాలు వచ్చిన ఏ సందర్భంలోనూ స్టడీ సర్కిల్ ఒక్క వారం కూడా వాయిదా వేయకుండా నిరంతరాయంగా కొనసాగించడం అధ్యయనం లో ఆదర్శవంతమైన కృషి సభ్యులు పట్టుదల తో సాధ్యం అయింది. అధ్యయన కేంద్రాలు, బృందాలు అవ్యశకత నేటిది కాదు, మార్క్స్ మిత్ర బృందం, లెనిన్, భగత్ సింగ్ కృషి లో అవి అంతర్భాగం. భగత్ సింగ్ పుస్తకాలు దొరకడం కష్టమైన సందర్భంలోనూ సంపాందించి చదివి, మిత్ర బృందం తో చదివించాడు. సిద్ధాంతాల అద్యయనం ద్వారా విప్లవ కత్తి మరింతగా పదునెక్కుతుంది అని ఉద్ఘాటించాడు.అధ్యయనం – ఆచరణకు వారు ఇచ్చిన ప్రాదాన్యత మనం గుర్తించిన మన కార్యాచరణ లొ అంతర్భాగం చేసుకోవడం లో చాలా లోపం ఉంది, పుస్తకాలు చదవడం విప్లవాత్మక చర్య గా భావించాలి. తెలంగాణ



రైతాంగ సాయుధ పోరాటానికి నాటి భౌతిక పరిస్థితులు కారణం కావచ్చు కానీ దానికి పునాది వేసింది ఆంధ్ర మహాసభ గ్రంథాలయ ఉద్యమం, విద్య కదా? స్టడీ సర్కిల్ బృందం లో దేశం లో ప్రతిష్టాత్మకమైన జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదివిన వారి నుంచి చాలా ప్రాథమిక స్థాయిలో విద్య ఉన్న కార్యాచరణ అనుభవం లో నుండి నిత్యం నేర్చుకుంటు సభ్యులు మాట్లాడం, సబ్జెక్టు పై బోధించడం లెనిన్ ఒకడుగు ముందు అనే ప్రాథమిక సూత్రం ఆధారంగా అత్యధిక సభ్యులు విషయం పరిగణ స్తాయి అంచనాతో చర్చులు, ముగింపు ఉంటాయి తప్ప పడిత జ్ఞానం అంతా రంగరించి పోయడం ఉండదు. అధ్యయనం అనేది కేవలం కుతూహలానికి మానసిక ఆనందానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజాన్ని మార్చుడానికి ఉపయోగపడాలి అనే అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య మాటాలను నిత్యం మనం చేసుకుంటు పరిణితి తో కూడిన కార్యాచరణ కు ,వర్గ, ప్రజా సంఘాల అభివృద్ధికి నాయకత్వం ను అభివృద్ధి చేయడం లో స్టడీ సర్కిల్ పాత్ర వెలకట్టలేనిది. తాజా ప్రజాతంత్ర ఉద్యమ మహాసభ లో ఎన్నికైన ఖమ్మం జిల్లా కమిటీ లో ఏడుగురు సభ్యులు, నాలుగురు జిల్లా ప్రజాసంఘాల ప్రధాన భాధ్యులు, మరోకరు విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన భాధ్యత మరో ఇద్దరు జిల్లా అకడమిక్ సబ్ కమిటీ సభ్యులు ఈ మొత్తం బృందం మండల, డివిజన్ స్థాయిలో వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఒకరు అనువాదాకులు గా, ముగ్గురు రచన లు చేయడం జరుగుతుంది. ప్రజా ఉద్యమాల్లో పని చేసేవారు సరైన అవగాహనతో పని చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టే అవకాశం ఉందని అందుకు అధ్యయన కేంద్రం దోహదపడుతుంది. వ్యక్తిగత అధ్యయనంతో పాటు సమిష్టి అధ్యయనం,చర్చ ద్వారా మరింత నైపుణ్యం సాధించే అవకాశం ఉంటుంది అనే పూర్తి విశ్వాసం తో వైరా స్టడీ సర్కిల్ ఉంది. అనేక ప్రపంచ ఉద్యమ చరిత్రలు ఆర్థిక సామాజిక అంశాల తో పాటు సాంస్కృతిక రాజకీయాంశాల పై విస్తృత చర్చ ఉంటుంది. భారతీయ తత్వశాస్త్రం, భారత జాతీయోద్యమం , ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, మార్క్స్ పెట్టుబడి గ్రంధాలు లాటిన్ అమెరికా పరిణామాలు, వామపక్షం నూతన ప్రపంచం, మహానీయుల జీవిత చరిత్రలు, భగత్ సింగ్, సుందరయ్య,లెనిన్, మావో రచనలు,భారత రాజ్యాంగం లాంటి అనేక పుస్తకాలు వరుస క్రమంలో చదివి,చర్చ జరిగింది ప్రస్తుతం కార్ల్ – జెన్నీ మార్క్స్ ప్రేమ – పెట్టుబడి రచయిత మేరిగేబ్రియల్ పుస్తకం భాగం –5 చర్చ కొనసాగుతుంది. ఆదివారం ఉదయం స్టడీ సర్కిల్ తోపాటు మార్క్స్ ద్విశత జయంతి, లెనిన్ నూరేళ్ళ అమరతం, సుందరయ్య శతజయంతి, అంబేద్కర్, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలు, ఢిల్లీ రైతు ఉద్యమం లాంటి సందర్భాల్లో ప్రత్యేక సెమినార్లు, సదస్సు లు నిర్వహిస్తూ ఫాసిస్టు, మతోన్మాద భావజాల వ్యతిరేక ప్రచారం నిర్వహించడం లో కృషి కొనసాగిస్తుంది. అనేక మంది విద్యార్థుల్లో ఈ స్టడీ సర్కిల్ చైతన్యం నింపింది . అనుబంధ స్టడీ సర్కిల్స్ నిర్వహించింది. వైరా స్టడీ సర్కిల్ ప్రారంభం చేసిన 3 జనవరి 2010 చదువుల తల్లి సావిత్రి భాయి ఫూలే జయంతి కావడం విశేషం. అవమానాలు, ఆటంకాలు ఎదురైనా స్త్రీ విద్య కోసం జ్యోతిరావు పూలే దంపతులు చేసిన కృషి భారత సమాజం పురుగోతి కి మార్గం. మార్క్స్ – జెన్నీ దంపతులు దోపిడీ రహిత సమాజ స్థాపన కోసం పూట గడవడం కష్టమైన పుట్టిన పిల్లలు పోషణకు డబ్బులు లేక జబ్బు పడి మరిణించిన చివరికి శవ పేటిక కొనుగోలు చేయుటకు చిల్లి గవలేక, తాకట్టు పెట్టుటకు ఇంట్లో వస్తువులు లేక పిల్లవాడి శవంతో రోజులు జాగారం చేసిన అధ్యయనం నుంచి,తమ లక్ష్యం నుంచి దృష్టి మరల్చలేదు.త్యాగధనులు జీవితం ఆదర్శం గా నూతన సమాజం అనివార్యం అనే ధృడ సంకల్పం తో పుట్టిన వర్గ లక్షణాలు, ఛాందస సంప్రదాయాలను వదిలించుకుంటు కార్మిక వర్గ దృక్పథం అలవర్చు కోంటూ ముందుకు , మునుముందు కు సాగుటకై అధ్యయనం ఓ మార్గం, స్వయం సాధన లేకుండా ఏదీ సాదించలేము.

# కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి: నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో కేరళ హెల్త్ పాలసీ తీసుకొని రావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం, సీపీఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో



వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రయివేటు ఆసుపత్రి అధిక బిల్లులపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి వైద్యం అనేది ప్రజలకు అందరికీ ఒక హక్కుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ తదితర అనారోగ్య సమస్యలకు డాక్టర్ లు పరిక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులో బిపి షుగర్ వచ్చినప్పుడు వచ్చే హెల్త్ సమస్యలపై ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్ ఫిజియోథెరపీ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ రావళ్ళ రంజిత్, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ రేష్మా దుర్గా , డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి రాజేష్, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, సుబ్బారావు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, శివనారాయణ, కళ్యాణం నాగేశ్వరరావు, పి కృష్ణ రావు, పి వాసు, స్వామి, జె వెంకన్న బాబు, భద్రం, పి.నాగేశ్వరరావు, పి గుమ్మడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# వాహ్ చాయ్ : పొంగులేటి

- **టీ స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఏరా చెల్లమ్మ... నీదేనా రా షాప్... ఏం రెడీ చేసావ్.... టీ చేశావా....ఇవ్వు ... వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఆ టీ స్టాల్ ను శనివారం మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మహిళలు స్వశక్తి తో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం రాత్రి జరిగిన పడిపూజకు ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కుమారుడు-కోడలు నిఖిల్ చంద్ర-అనీల, కూతురు డాక్టర్ గంగుల గంగాభవానిల తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అయ్యప్ప స్వామికి దీపాలు వెలిగించి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యాన జరిగిన ఈ పూజా కార్యక్రమంలో వేద పండితులు ఎంపీ రవిచంద్ర,ఆయన కుమారుడు నిఖిల్ చంద్రలకు పూలమాలలు వేసి, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ పూజలో ఎంపీ రవిచంద్ర మనవళ్లు గంగుల సనవ్, గంగుల సౌరవ్, మనమరాలు వద్దిరాజు సహస్రిక, బీఆర్ఎస్ నాయకులు జెన్నాయికోడే జగన్మోహన్,బొమ్మరాతి వేణుకుమార్, జెన్నాయికోడే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ పూజకు పెద్దసంఖ్యలో హాజరైన అయ్యప్పస్వాములకు ఎంపీ రవిచంద్ర అన్నప్రసాద వితరణ చేశారు.

# ఏజెన్సీ చట్టాలు హక్కుల రక్షణ కొరకు ఉద్యమిద్దాం

- **ఆదివాసి నాయకులు మల్లు దొర**



**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

భారత రాజ్యాంగంలో ఆదివాసులకి కలిపించబడ్డ ఏజెన్సీ చట్టాలను కాపాడవలసిన బాధ్యత నేటి ఆదివాసి యువతపై ఉందని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు భద్రాచలం డివిజన్ మాజీ అధ్యక్షులు సోంది మల్లు దొర అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించిన ఆయన ఈ సందర్భంగా యువతతో మాట్లాడిన ఆయన ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని భ్రమలో ఉంటే మోసపోతామని యువత ఉద్యమానికి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసి సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులకు పట్టింపు చిద్ధ శుద్ధే లేదని గ్రహించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/59 1/70 చట్టాలు అమలులో ఉన్నా వాటికి వ్యతిరేకంగా అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీలో విచ్చల విడిగా కొందరు గిరిజనేతర్లు అక్రమ బహుళ కట్టడాలు కడుతున్నా వాటిపై అధికారులు చర్యలు లేవని వాపోయారు జీవో నెంబర్ 3 కొరకు ఆదివాసి యువత నిరుద్యోగులు ఉద్యమించాలని అన్నారు. 29 శాఖాలలో ఉద్యోగాలు 100% ఆదివాసులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు. పవన్ కుమార్ సున్నం సందీప్ కాక రమేష్ కారం మురళి ఆదివాసి యువత పాల్గొన్నారు.

# ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులుగా గజ్జి సూర్యనారాయణ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన గజ్జి సూర్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులుగా నియమించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను ఈ సందర్భంగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మరియు తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అదేవిధంగా రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు నా శాయ శక్తుల కష్టపడి పార్టీ అభ్యున్నతికి పనిచేసి, ఈ పదవికి వన్నెతెస్తానని నా వంతుగా నేను కృషి చేస్తానని తెలిపినారు.

# పర్ణశాల ప్రధమ చికిత్స కేంద్రాలా ఏర్పాట్లను పరిశీలించిన డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ భాస్కర్ నాయక్



**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన పర్ణశాలలో మరికొద్ది రోజులలో ముక్కోటి ఉత్సవాలల జరగనున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్న ప్రధమ చికిత్స కేంద్రాల ఏర్పాట్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ శనివారం పర్ణశాలను సందర్శించి పరిశీలించారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని అనారోగ్యాలకు గురైన భక్తులకు సత్వరం వైద్య సేవలు అందించాలని వైద్యులు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పర్ణశాల దుమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనకీ చేసిన అయన రిజిస్టర్లన్నీ తనిఖీ చేసి డ్రగ్స్ స్టోర్ రూమ్ లు తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిప్యూటీ డిఎంహెచ్వో మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చైతన్య డిఎంహెచ్ఓ సిసి పాయం శ్రీను వైద్యాధికారులు డాక్టర్ పుల్లారెడ్డి డాక్టర్ రుక్మాకర్ డాక్టర్ రేణుక ఏ ఎన్ ఎమ్ లు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్ణశాలలో వామనావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన రామయ్య

**దుమ్మగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

ముక్కోటి ఉత్సవాలలో భాగంగా పర్ణశాల ప్రముఖ పుణ్యక్షేత్రం సీతారామచంద్రస్వామి ఆలయంలో ఐదో రోజు వామనవతారంలో రామయ్య భక్తులకు దర్శనం ఇచ్చారు. రామయ్యను అలంకరించిన ఆలయ పూజారులు ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసినమండపంలో స్వామి వారిని ఆసిఫ నింప చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ బాలసుందరం, తాడేపల్లి వారిచే శ్రీరామ చరిత్ర హారికథా కాలక్షేపం నిర్వహించారు. ప్రముఖ గాయని కుమారి వాగ్దేవి వారి గాణామృతముతో రామ సంకీర్తనలు చేసి భక్తులను మంత్ర ముగ్దులను చేశారు. భద్రాచల చిన్నారులు కుమారి భవ్య వారి బృందం కూచిపూడి నాట్య ప్రదర్శన చేసి అలరించారు. స్థానికులు భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని తరించారు. అందరికీ స్వామివారి ప్రసాదంగా చక్కెరపొంగలి ప్రసాదమును వితరణగా అందించారు. ఈకార్యక్రమాలలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు నరసింహాచార్యులు, నలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భారద్వాజచార్యులు, శివ, రాము సిబ్బంది పాల్గొన్నారు.